ప్రతి సమస్యకీ ఓ పరిష్కారం

# 99 సెకన్ల కథలు

జి.వల్లీశ్వర్

ఎమెస్కో

# కథాక్రమం


| | | |
|---|---|---|
| 1. | రాగమతి–వెంకట్ రుసరుసలు | 13 |
| 2. | ఏరా, నా మాయల మరాఠీ! | 15 |
| 3. | రామరాజ్యం చప్పట్లు! | 18 |
| 4. | ధర్మ'రాజు' అసత్యం చెప్పాడా? | 21 |
| 5. | పద్దూ కమ్యూనికేషన్లు! | 23 |
| 6. | మాటే మంత్రం! | 25 |
| 7. | గుడి గంటలు మోగాయి | 28 |
| 8. | దంతధావనం! | 31 |
| 9. | మంథరలూ ఉంటారు! | 35 |
| 10. | ఇలా కూడా జరిగింది | 38 |
| 11. | అంకుల్, ఈ కథ చాలు.. | 41 |
| 12. | పెళ్ళి పిల్ల తేల్చేసింది! | 44 |
| 13. | ఛెళ్ళుమన్న మాట! | 47 |
| 14. | శేషయ్య చెప్పిన భారతం | 50 |
| 15. | తెలుగు భాష వైభవం! | 53 |
| 16. | దుర్మార్గపు అత్త, మొగుడు? | 56 |
| 17. | కారు వెనక్కి తిరిగింది! | 59 |
| 18. | మన సమస్యలు ఎంత పెద్దవి! | 62 |
| 19. | ...పోతే, ఏడిస్తే ఎంత తప్పు? | 65 |
| 20. | శాపగ్రస్తులు! | 68 |
| 21. | పద్మిని చూసింది...? | 71 |
| 22. | సీతనిస్తానంటే రాముడు ఒప్పుకోలేదు? | 74 |
| 23. | ఇలాంటి అధికారుల్ని చూశారా? | 77 |
| 24. | ఓ కథ శక్తి ఎంత? | 80 |
| 25. | సగం స్పృహ! | 83 |

26. ఇక కారు ఆగదు 86
27. గీత ముందు ఎదిగిపోతావ్! 89
28. 'కూతల 'మేథస్సు! 91
29. ప్రసాద్ చేసిన అ 'ధర్మం'... 94
30. ఇంటింటి కథ 97
31. ఆ ఫోన్ ఇప్పటికీ మోగుతూనే ఉంది... 100
32. ప్రేమ గీత! 103
33. అందులో ఏముంది? 106
34. తెలివైన దేశభక్తి! 109
35. ఇది ఇప్పుడిచ్చే బహుమతి కాదు! 112
36. పెద్ద కొడుక్కి పెద్ద వాటా? 115
37. న్యాయమా? ధర్మమా? 118
38. అత్తగారు – ఆరు గంటల కాఫీ 120
39. కృష్ణదాసు ఎందుకండీ? 122
40. మంత్ రోజుల్లో...! 125
41. ఫల్గుణరావుకి ఇప్పటికీ తెలీదు 128
42. శంభులింగం దేశభక్తుడు! 131
43. వాయస ప్రపంచం! 134
44. రెండు కపోతాలు 137
45. అలాంటి గురువులూ కావాలి! 140
46. హృదయం సువిశాలమైతే...! 143
47. మా 'అర్జునుడికి' చెప్పిన రహస్యం! 146
48. కాముడినిర్వేదం 148
49. పెళ్ళాం మాట వినాలి 151
50. ఆశావాది – నిరాశావాది 154
51. రాముడూ ఇలాగే చేశాడు! 157
52. మంత్రి కూతురికి అవమానం! 160

| | | |
|---|---|---|
| 53. | ఎంత పెద్ద నేరం చేస్తున్నాం! | 163 |
| 54. | అమెరికా వెళ్ళిపోతా... | 166 |
| 55. | అంతరిక్షంలోకి ఎగరాలి! | 168 |
| 56. | వాస్తు అంటదు! | 170 |
| 57. | మనకి శేషయ్యేందుకు? | 173 |
| 58. | నువ్వు నాకు నచ్చావు | 176 |
| 59. | ఏది స్థిరంగా వుంటుంది? | 178 |
| 60. | వియ్యపురాలి అలక! | 180 |
| 61. | ఒక చదువుకున్న ఇల్లాలు | 183 |
| 62. | విజయం వెనకాల ఎవరున్నారు? | 186 |
| 63. | ఓ చిన్నముక్క అది! | 188 |
| 64. | ఆ కుటుంబం నడుస్తుంది... | 190 |
| 65. | పులి – తేనె | 193 |
| 66. | ఆర్ టి సి బస్సు సీటు, టిక్కెట్! | 195 |
| 67. | వదిన x ఆడపడుచు | 197 |
| 68. | ధర్మరాజు చెప్పిన 'ధర్మం' | 199 |
| 69. | గీతకి నచ్చిన వరుడు! | 201 |
| 70. | రాజన్న శాస్త్రి వైద్యం! | 204 |
| 71. | భార్యని ఏడిపించిన భర్త! | 206 |
| 72. | నన్నెందుకు బ్రతికించావ్? | 208 |
| 73. | పెళ్ళికి ముందే విడాకులా? | 210 |
| 74. | తల్లి ఋణం! | 212 |
| 75. | పార్కులో రొమాన్స్! | 214 |
| 76. | తెలుగు సిగ్గు! | 216 |
| 77. | కాంతం మొగుడు | 218 |
| 78. | దేవుడి భాష! | 220 |
| 79. | మొగుడూ, పెళ్ళాం, తాయెత్తు! | 222 |

80. పద్మిని X రాధిక 224
81. అలా పడ్డారు! 226
82. భార్యల తప్పులు! 228
83. గుణవతి అహంభావం! 230
84. అలుక్కుపోయిన నీళ్ళు 232
85. ఏం చెప్పింది 'సుమతి?' 234
86. ఎవరు కారణం? 236
87. శాంత స్వార్థం! 239
88. ఇతన్ని ఎలా చూడాలి? 241
89. గీతోదయం! 243
90. నరకానికి మార్గం 245
91. ఒక్కడే మంచివాడు! 248
92. భార్యలు మాట వినరు! 251
93. చంద్రం – శాంతి –? 254
94. కె.ఎంగారి సంస్కారం! 257
95. పెళ్ళానికి పి.డి వాగ్దానం 260
96. పెళ్ళికి నన్ను తీసుకెళ్తారా? 262
97. రైలు పట్టాల మీద... 264
98. వ్యాసుడు చెప్పిన 'రహస్యం' 267
99. గీతే గీతని నడిపిస్తుంది 270

# రాగమతి-వెంకట్ రుసరుసలు

"అవతల వ్రతానికి సమయం దాటి పోతోంది. ఇంత ఎండల్లో ఆ పట్టుచీర కోసం వెంపర్లాటెందుకు? వంగపండు రంగు కాటన్ చీర ఉండాలి కదా! బాగుంటుంది. అది కట్టుకో..." విసుక్కున్నాడు యాభై ఏళ్ల వెంకట్రావు.

"వ్రతానికి వచ్చే వాళ్లంతా పట్టు చీరెలు కట్టుకొస్తారు. నాకేం తక్కువని నేను కాటన్ చీర కట్టుకోవాలి?..." అంటూనే పట్టుదలగా తనకిష్టమైన పట్టుచీర దొరికేదాకా వెదికి, అప్పుడు గదిలోంచి బయటకొచ్చింది రాగమతి.

ఆ ముదురు ఎరుపురంగు పట్టుచీర చూస్తూనే వెంకట్రావుకి ఇంకా చిర్రెత్తుకొచ్చింది. 'వంగపండు రంగు కాటన్ చీర ఎంత బాగుంటుంది? ఈ ఆడవాళ్లు మన మాట ఎప్పుడు వింటారు కనుక!' అని విసుక్కుంటూ కారు తీశాడు వెంకట్రావు.

అతను విసుక్కోవటం రాగమతికి నచ్చలేదు. 'నా టేస్ట్ ఇతనికి ఎప్పుడు నచ్చింది కనుక!' రుసరుసలాడుతూ ఆమె కూడా కారెక్కింది.

దారిలో, యథాలాపంగా భర్త మొహం వంక చూసింది. 'ఈ మహానుభావుడు నిన్న, ఇవ్వాళ గడ్డం గీయలేదు. అబ్బా!... తలకి రంగు వేసి పదిరోజులు దాటినట్లుంది. జుట్టు మొదళ్ళు తెల్లగా కనిపిస్తున్నాయి. నలుగురిలోకి వెళ్తున్నాం కదా! కాస్త ఆ జుట్టుకి రంగు వేసుకోవచ్చు కదా!'... ఇలా అనుకోని ఊరుకోక, పైకి అనేసింది.

"నా జుట్టు నా ఇష్టం" అంటూ ధుమ ధుమలాడాడు వెంకట్రావు. అంతే! మాటా మాటా పెరిగింది. చివరికి ఇద్దరూ ఎడ మొహం పెడ మొహంతో వ్రతానికి వెళ్లారు.

సహస్ర చంద్ర దర్శనం చేసిన పెద్దాయన శేషయ్య వీళ్ళని చూసి ఉత్సాహంగా పలకరించారు.

"ఓహో, చిలుకా గోరువంకలు సమయానికి వచ్చేశారే!" అన్నారు శేషయ్య వాళ్ళిద్దర్నీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ.

ఆ ఇద్దరూ మొహం మీద కొంచెం నవ్వు పులుముకుని, "నమస్కారం" అన్నారు.

సహజంగా పుట్టుకొచ్చిన నవ్వుకి, అసహజంగా పులుముకున్న నవ్వుకి తేడా బాగా తెలిసిన వయస్సు, అనుభవం శేషయ్యగారిది.

ఇద్దరి మొహాలు చూడగానే పసిగట్టారు – 'ఏదో జరిగిందని'. ఇద్దరికీ బంధువైన శేషయ్య వాళ్ళని ఓ పక్కకి తీసుకెళ్లి గట్టిగా అడిగి విషయం తెలుసుకున్నారు.

వెంకట్రావు తన పురుషాధిక్య వాదన బలంగా వినిపించాడు. "ఈవిడతో ఎప్పుడూ ఇంతేనండి..." అంటూ తన ఉమ్మస్సు అంతా వెళ్ళగక్కాడు.

రాగమతి ఊరుకోలేదు.

తనలోని స్త్రీ వాద రచయిత్రిని బయటకు లాగి ప్రయోగించింది. తనని వేధిస్తున్న వెంకట్రావు వీరగాథల్ని ఏకరువుపెట్టింది.

"చివరికి ఇవ్వాళ కూడా..." అంటూ తన వేదన అంతా కక్కేసింది.

అంతే!

శేషయ్య ఫెళ్ళున నవ్వారు. "మీ ఇద్దరూ ఎప్పటికీ ఇలాగే ఉండాలి సుమా" అంటూ పరమానందంగా దీవించారు. ఇద్దరికీ ఒళ్ళు మండిపోయింది.

"చూడమ్మా రాగమతి. అందరూ పట్టు చీరెలే కట్టుకొస్తారు. వంగపండు రంగు కాటన్ చీర కట్టుకొని, అందరికన్నా విభిన్నంగా నా భార్య కనిపించాలి' అని మీ ఆయన కోరుకున్నాడు.... అతను తెల్లజుట్టుకి రంగేసి, గడ్డం నీటుగా గీసుకొని, నలభై ఏళ్ల కుర్రాడిలా అందరిలో అందంగా కనబడాలని నువ్వు కోరుకున్నావు... ఒకరంటే ఒకరికి ఎంత ప్రేమ! ఇప్పుడు మీ ఇద్దరు చెప్పిన విషయాల సారాంశం ఇదే...." అంటున్నారు శేషయ్య.

"అయ్యా శేషయ్యగారు, ఇక్కడ వధూ వరులకి అక్షతలు వెయ్యాలి, రండి" అంటూలోపల్నుంచి కేకేశారు.

"ఇక్కడా ఇదో రకం అక్షింతలు వేస్తున్నా. వస్తున్నా" అంటూ శేషయ్య, ఆ వెనకాలే సిగ్గుపడుతూ వెంకట్రావు, రాగమతిలోపలికి నడిచారు.

★ ★ ★